## ఆత్మగౌరవ ప్రతీకలుగా సంఘ భవనాలు

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, మార్చి13: సామాజిక భవనాలు చర్చ వేదికలుగా, సమస్యలు పరిష్కరించుకోవడానికి వేదికలుగా, ఆత్మగౌరవ ప్రతీకలుగా నిలుస్తాయని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని సుభాష్‌నగర్ అంబేద్కర్ కాలనీలో ఆదర్శ అంబేద్కర్ సంఘ భవన నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. మున్సిపల్ పరిధిలో ఇప్పటివరకు 33 కులసంఘాల సామాజిక భవనాలకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గుర్రం తిరుపతి, నాయకులు గుర్రం అశోక్, సంటి అంజిబాబు, బాలయ్య, సంటి లచ్చయ్య, పిట్టల నర్సయ్య, గంగాధర్, గుండం నర్సయ్య పాల్గొన్నారు.

### కిష్టంపేటలో పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

చందుర్తి, మార్చి 13: కిష్టంపేటలో పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భూమిపూజ చేశారు. ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చిన సంఘం సభ్యులను విప్ అభినందించారు. ఇక్కడ జడ్పీటీసీ నాగంకుమార్, సింగిల్ విండో మాజీ చైర్మన్ ముస్కు ముకుందరెడ్డి, నాయకులు అంబిరి నరేశ్, పిట్టల రవీందర్, అంజయ్య, సంఘం సభ్యులు ఉన్నారు.

చందుర్తి: కిష్టంపేటలో పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

# సోదరుడి మృతికి కారణమైందని..

- మహిళపై లైంగికదాడి, హత్య
- నాలుగు రోజుల్లో కేసును ఛేదించిన పోలీసులు
- నిందితుల ఇద్దరి అరెస్ట్
- వివరాలు వెల్లడించిన ఎస్పీ అఖిల్ మహాజన్

సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

ఎల్లారెడ్డిపేట, మార్చి 13: తమ సోదరుడి మృతికి కారణమైందంటూ వరుసకు అత్త అయిన ఓ మహిళపై కక్ష పెంచుకున్నాడు. తన మిత్రుడితో కలిసి సదరు మహిళపై లైంగిక దాడికి పాల్పడి, అత్యంత పాశవికంగా హత్య చేశాడు. ఈ క్రమంలో పోలీసులు నాలుగు రోజుల్లోనే కేసును ఛేదించగా, ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్పీ అఖిల్ మహాజన్ బుధవారం వెల్లడించారు. వీర్నపల్లి మండలం వన్‌పల్లికి చెందిన శివరాత్రి మల్లవ్వకు (44) కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన రాములుతో 2000 సంవత్సరంలో వివాహమైంది. ఇద్దరు కుమారులు జన్మించిన పిదప భార్యాభర్తల మధ్య మనస్పర్థాలు రావడంతో మల్లవ్వ తన తల్లిగారింట్లో ఒంటరిగా ఉంటున్నది. నాలుగేండ్ల క్రితం వేములవాడ మండలం అగ్రహారం గ్రామానికి చెందిన మాదిగని దేవరాజు మల్లవ్వ బంధువుల అమ్మాయిని పెండ్లి చేసుకుందామని అనుకున్నాడు. కానీ దేవరాజుకు ఫిట్స్ ఉండడంతో మల్లవ్వ అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో దేవరాజు మనస్తాపానికి గురయ్యాడు. అనారోగ్యం బారినపడి కొద్ది రోజులకు మృతి చెందాడు. దీంతో దేవరాజును ఎక్కువగా అభిమానించే వరుసకు తమ్ముడైన మాదిగని రవీందర్ మల్లవ్వపై కక్ష పెంచుకున్నాడు. అప్పటికే రవీందర్ నేరాలకు పాల్పడేవాడు. ఈ క్రమంలో తంగళ్లపల్లి మండలం టెక్స్‌టైల్ పార్క్‌కు చెందిన భూక్యా మహేశ్‌తో కలిసి మల్లవ్వను హత్య చేసేందుకు నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 8న రాత్రివేళలో రవీందర్, మహేశ్ మల్లవ్వ ఇంటికెళ్లి ఆమెను కొడవలితో గొంతు కోసి హత్య చేశారు. అనంతరం మృతదేహంపై ఉన్న ఆభరణాలు, బీరువాలో ఉన్న ₹3,100 నగదు, ఏటీఎం కార్డులు, సెల్‌ఫోన్ తీసుకొని పారిపోయారు. ఈ నెల 9న మల్లవ్వ తమ్ముడు బత్తుల రాము ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు. కేసును సవాలుగా తీసుకున్న డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, గంభీరావుపేట ఎస్ఐలు రమాకాంత్, రమేశ్, రామ్మోహన్ సీసీ కెమెరాల పుటేజీలు పరిశీలించారు. హత్య జరిగిన స్థలంలో క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్స్ ఆధారాలతో నిందితులను అరెస్ట్ చేశారు. మల్లవ్వపై లైంగిక దాడికి పాల్పడి, హత్యచేసి ఆభరణాలు, నగదు ఎత్తుకెళ్లినట్లు నిందితులు ఒప్పుకొన్నారని ఎస్పీ తెలిపారు. నాలుగు రోజుల్లోనే కేసును ఛేదించిన అధికారులు, టెక్నికల్ టీం ఎస్ఐ జునైద్, ఫింగర్‌ప్రింట్ ఏఎస్ఐ శరత్, క్రైంటీం సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## నేతన్నల రిలే దీక్ష విజయవంతం చేయాలి

రాజన్న సిరిసిల్ల, మార్చి 13 (నమస్తే తెలంగాణ): వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభాన్ని నివారించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని పవర్‌లూం వర్కర్స్ యూనియన్ జిల్లాధ్యాక్షుడు కోడం రమణ డిమాండ్ చేశారు. గురువారం నుంచి 24గంటల పాటు నిర్వహించే రిలే నిరాహార దీక్షను విజయవంతం చేయాలని బుధవారం ఆయన ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సిరిసిల్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద నిర్వహించే దీక్షా శిబిరం వద్దకు ఉదయం 10గంటల్లోగా నేతన్నలందరూ తరలిరావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వస్త్ర పరిశ్రమకు ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, కొత్త ఆర్డర్లు ఇచ్చి నేతన్నలకు ఉపాధి కల్పించాలని కోరారు.

## వివాహ వేడుకకు వినోద్, చల్మెడ హాజరు

సాయివరుణ్‌బాబు-నవ్య వధూవరులను ఆశీర్వదిస్తున్న కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్‌కుమార్, చల్మెడ లక్ష్మీనరసింహారావు, నాయకులు

వేములవాడ, మార్చి13: మున్సిపల్ కౌన్సిలర్ ముప్పిడి సునంద-శ్రీనివాస్ దంపతుల కుమారుడు సాయివరుణ్‌బాబు వివాహం నవ్యతో బుధవారం కరీంనగర్ వసుధ కన్వెన్షన్‌లో జరిగింది. ఈ వేడుకకు కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, జడ్పీ మాజీ చైర్మన్ తీగల రవీందర్‌గౌడ్, నేతలు ఎర్రం మహేశ్, ఈర్లపల్లి రాజు, రాంబాబు, చీటి రాధాకిషన్‌రావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

**ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. సింగం లింగయ్య, S/o. భూమయ్య, సుబ్రహ్మణ్యంనగర్, వేములవాడ పట్టణం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన భాశీస్థలం దీని యొక్క విస్తీర్ణం: 134.16 చ॥గ॥, దీని యొక్క సర్వేనెం. 1373, వేములవాడ పట్టణం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తన భాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు.కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 13-03-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: sd/- పెన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.
వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

## 'కమ్యూనిటీ కాంటాక్ట్'తో శాంతి భద్రతల పరిరక్షణ

- డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి

మాట్లాడుతున్న డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి

తెలంగాణ చౌక్, మార్చి 13: శాంతిభద్రతల పరిరక్షణ కోసం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సుందరయ్యనగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి, మాట్లాడారు. ఈ ప్రోగ్రాం ద్వారా గ్రామాల్లో గానీ, పట్టణాల్లో అనుమానితులు, నేరస్తులు ఉంటే గుర్తించే అవకాశం ఉందన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, పేలుడు పదార్థాలను జాగిలలతో విస్తృత స్థాయిలో తనిఖీలు చేపట్టనున్నట్లు వివరించారు. నేరరహిత జిల్లాగా మార్చాలనే ఉద్దేశంతో ఎస్పీ అఖిల్‌మహాజన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సరైన పత్రాలు లేని 52ద్విచక్రవాహనాలు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ సీఐలు రఘుపతి, సదన్‌కుమార్, ఎస్ఐలు, కేంద్రబలగాలు, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## వైభవంగా అయ్యప్పస్వామి సమేత పరివార దేవతా విగ్రహాల శోభాయాత్ర

ఉత్సవమూర్తులను గ్రామంలోని పురవీధుల గుండా ఉరేగింపుగా ఆలయానికి తీసుకువస్తున్న గ్రామస్తులు

రుద్రంగి, మార్చి 13: మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి సమేత పరివార దేవతా విగ్రహాల శోభాయాత్రను అయ్యప్ప స్వాములు, గ్రామస్తులు బుధవారం వైభవంగా నిర్వహించారు. అయ్యప్పస్వామి సమేత పరివార దేవతా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా ఉత్సవమూర్తులను అశ్వవాహనంలో గ్రామంలోని మార్కండేయ ఆలయం నుంచి పుర వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించి ఆలయానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అయ్యప్ప సేవాసమితి సభ్యులు మాట్లాడుతూ, గురువారం ఉదయం నుంచి ఆలయంలో శాంతి పాఠం, మహాగణపతి పూజలు, పుణ్యాహవచనం, పంచగవ్యమేళనం, రుత్విగ్వరణం, యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ఠ, గణపతి హోమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

సిరిసిల్ల రూరల్, మార్చి 13: తంగళ్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను బుధవారం డీపీవో అధికారి వీర బుచ్చయ్య పరిశీలించారు. కేంద్రాల్లో వసతులు, నిర్వహణను పర్యవేక్షించి, బీఎల్‌వోలకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట మండల పరిషత్ సూపరింటుండెంట్ విజేందర్‌రెడ్డి ఉన్నారు.

## నీటిని పొదుపుగా వాడుకోవాలి

పోతిరెడ్డిపల్లిలో మాట్లాడుతున్న రీజనల్ డైరెక్టర్ కృష్ణమూర్తి

ఎల్లారెడ్డిపేట, మార్చి 13: నీటిని పొదుపుగా వాడుకోవాలని సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు రీజనల్ డైరెక్టర్ జీ కృష్ణమూర్తి సూచించారు. బుధవారం పోతిరెడ్డిపల్లిలో నీటి లభ్యత, వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించి, మాట్లాడారు. ప్రస్తుతం గ్రామంలో నీటి నిల్వకు ఇబ్బందులు లేవని, వరి సాగుతో నీటి వినియోగం ఎక్కువ అవుతుందన్నారు. యాసంగిలో పంట మార్పిడి జరుగాలని, డ్రిప్ ఇరిగేషన్‌పై రైతులు దృష్టిపెట్టాలన్నారు. గ్రామంలోని భూగర్భజలం తాగు, సాగుకు నీరుకు అనుకూలంగా ఉన్నట్లు పదేండ్ల వివరాల ఆధారంగా నిర్ధారించినట్లు చెప్పారు. భూగర్భ జలాల పెంపునకు వర్షపు నీరే ఆధారమైనందున వాటర్ రీచార్జి స్ట్రక్చర్స్‌ను ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఇక్కడ సైంటిస్టులు వీ ఆర్ రాణి, ఎం సుధీర్‌కుమార్, కే రాంబాబు, అతార్‌పవార్, ఏవో భూంరెడ్డి, కార్యదర్శి దేవేంద్ర, తదితరులు ఉన్నారు.

## కేక్‌లు కోసి.. హెల్మెట్లు అందించి..

యువకులకు హెల్మెట్ అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రుద్రంగి, మార్చి 14: బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలను మానాల గ్రామంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, నాయకులు కేక్ కట్ చేసి.. స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం 500మంది యువకులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. ఇక్కడ మానాల పీఏసీఎస్ చైర్మన్ ఏలేటి చిన్నారెడ్డి, మాజీ సర్పంచులు మోహన్, మంగీలాల్, రవి, రాజు, గజన్‌లాల్, కమ్మర్‌పల్లి మాజీ వైస్ఎంపీపీ రాజారాం, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నాయిని రాజేశం, నేత లు సుందర్‌నాయక్, రాందాస్, జూల భూమ య్య, కోడూరి రమేశ్, భూమానాయక్, లక్కాకుల రమేశ్, లస్మయ్య, భూపతి పాల్గొన్నారు.

## ఎల్ ఎండీకి నీటి విడుదల

జలాశయం గేట్లు ఎత్తడంతో దిగువకు వెళ్తున్న నీరు

బోయినపల్లి, మార్చి 13: రాజరాజేశ్వర జలాశయం పది గేట్ల ఎత్తి దిగువన ఉన్న ఎల్ఎండీకి 3,500క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టుకు ఎలాంటి ఇన్‌ఫ్లో రావడం లేదు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 27.55 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 11.26 టీఎంసీలు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## డ్రోన్ వినియోగంపై అవగాహన

ముస్తాబాద్, మార్చి 13: ఇఫ్‌కో ఎరువుల కంపెనీ ఆధ్వర్యంలో సబ్సిడీపై ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి అందించిన డ్రోన్ యంత్రం పని తీరుపై డీసీవో బుద్ధనాయుడు, పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు బాపురావు బుధవారం రైతులకు అవగాహన కల్పించారు. డ్రోన్ యంత్రం కావాల్సిన వారు సహకార సంఘంలో సంప్రదిస్తే నామమాత్రం చార్జిలతో అద్దెకు ఇస్తామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తన్నీరు బాపురావు కోరారు.

డ్రోన్ యంత్రాన్ని పరిశీలిస్తున్న డీసీవో బుద్ధనాయుడు

నమస్తే తెలంగాణ CLASSIFIED

**BIRTH CHANGE**

★భూక్య రమేష్ S/o శంకర్ R/o H.No. 1-67/2, బట్వంతల్ తేర్లుమద్ది, తేర్లుమద్ది, మం॥ ముస్తాబాద్, జి॥ రాజన్న సిరిసిల్ల గారికి చెందిన L8031836 నెంబర్ గల పాస్‌పోర్ట్ మీద పుట్టిన తేదిని 01-01-1989 నుండి 20-08-1995 గా మార్చబడినది అని తెలియజేస్తున్నాము.
NTK-00000

**CHANGE OF NAME**

★I, VANGALA NARSIMHULU, R/o. 4-48/1, Gollakunta, Akkannapet, Siddipet, TS. Changed My Name as VANGALA NARSIMHA REDDY, S/o. Vangala Raji Reddy.
NT-328404

★I, CHITUKURI ANIL KUMAR, R/o. 8-17, Kothapally H, Karimnagar, TS. Changed My Name as CHITUKURI ANIL, S/o. Chitukuri Kanakaiah.
NT-328404

★I, KURIKYALA CHANDRA SHEKAR, R/o. 3-11, Jaina, Dharmapuri, Jagityal, TS. Changed My Name as KUDIKYALA CHANDRA SHEKAR, S/o. Chendraiah.
NT-328404

★I, MALLARAM SHANKAR BABU, R/o. 2-15/1, Moodapalli, Rajanna Sircilla TS, have Changed My Name as MAILARAPU SHANKAR, S/o. Mallaram Mallaiah.
NT-328404

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

సిరిసిల్ల రూరల్, మార్చి 13: తంగళ్లపల్లి మండలం మండెపల్లిలో బుధవారం టీడీఎఫ్ ఇండియా, టీడీఎఫ్ కెనడా సంయుక్తంగా డ్రగ్స్ అవేర్నస్ కోసం యువతకు క్రికెట్ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టిందని టీడీఎఫ్ కెనడా సభ్యుడు విక్రం, టీడీఎఫ్ ఇండియా ప్రెసిడెంట్ మట్ట రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం డ్రగ్స్ అవర్నెస్ కోసం క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. డ్రగ్స్ మహమ్మారిమై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వారు చెప్పారు.

## 19న మండల సమావేశం

సిరిసిల్ల రూరల్, మార్చి 13: తంగళ్లపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 19న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీపీ పడిగెల మానస అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

## గాలికుంటు నివారణ టీకాలు

వేములవాడరూరల్, మార్చి13: ఫాజుల్‌నగర్‌లో పశువులకు గాలికుంటు నివారణ టీకాల శిబిరాన్ని ప్రశు వైద్యాధికారి ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలు వేయించాలని వైస్ ఎంపీపీ జక్కుల కవిత సూచించారు. ఇక్కడ సిబ్బంది మాధవి, రజిత, రాజేందర్, శ్రీనివాస్, రాంరెడ్డి ఉన్నారు.

బోయినపల్లి, మార్చి 13: మర్లపేటలో పశువులకు ఎంపీపీ వేణుగోపాల్ టీకాలు వేసి, శిబిరాన్ని ప్రారంభించారు. ఇక్కడ జిల్లా పశువర్ధక శాఖ అధికారి కొమురయ్య, మండల పశు వైద్యాధికారులు రమేశ్, శ్రీధర్, నాయకులు భీమ్‌రెడ్డి మహేశ్వర్‌రెడ్డి, లంకల సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి సాయం

ఇల్లంతకుంట, మార్చి 13: పెద్దలింగాపూర్‌లో నల్గొండ కనకయ్య ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని కేఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్ కాంట్రాక్టర్ వెంకటేశ్వర్‌రావు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబానికి రూ.1.50లక్షల ఆర్థిక సాయం అందించారు. అనంతరం కాంట్రాక్టర్‌కు రజక సంఘం నాయకులు, మాజీ సర్పంచ్ గొడిశెల జితేందర్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఈజీఎస్ సామాజిక తనిఖీ

గంభీరావుపేట, మార్చి 13: మండల పరిషత్‌లో ఎంపీపీ వంగ కరుణ అధ్యక్షతన బుధవారం ఈజీఎస్ సామాజిక తనిఖీ నిర్వహించారు. 2022-23లో మండలంలో చేపట్టిన పనుల వివరాలు, కూలీల పని దినాలు, డబ్బుల చెల్లింపు వివరాలు తెలుసుకొన్నారు. ఇక్కడ జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, ఎంపీటీసీలు కోటయ్యగారి రాజేందర్‌రెడ్డి, నాగభూషణం, ఎంపీడీవోలు రాజేందర్, శ్రీనివాస్, ఏపీవో అరుణ, ఎంపీవో రాజశేఖర్, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు ఉన్నారు.

## సమన్వయంతో పని చేయాలి

కలెక్టరేట్‌లో క్యాలెండర్, డైరీని ఇవిష్కరిస్తున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

కలెక్టరేట్ మార్చి, 13: అధికారులందరూ సమన్వయంతో పనిచేస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలపాలని కలెక్టర్ అనురాగ్ జయంతి పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టర్ చాంబర్‌లో (డీవో ఎఆర్ఎస్) డిస్ట్రిక్ట్ ఆఫీస ర్స్ అసోసియేషన్ (జిల్లా అధికారుల సంఘం) ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్లు ఖీమ్యానాయక్ గౌతమి ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీవోఏఆర్ఎస్ జిల్లా కార్యదర్శి డా వినోద్‌కుమార్, ట్రెజరర్ పీబీ శ్రీనివాసాచారి, వైస్ ప్రెసిడెంట్ జీ శ్రీనివాస్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ కే కొమురయ్య, పబ్లిసిటీ సెక్రటరీ మోహన్ రెడ్డి, ఈసీ సభ్యు లు ఎన్ రాఘవేందర్, పీ లక్ష్మీరాజం, మల్లికార్జున్‌రావు, డీపీఆర్వో శ్రీధర్, డీపీవో వీర బుచ్చయ్య, మైనార్టీ సంక్షేమశాఖ ఓఎస్‌డీ సర్వర్‌మియా పాల్గొన్నారు.

## శాలివాహనుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ముస్తాబాద్: మొల్లమాంబ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

వేములవాడ, మార్చి 13: కుమ్మరి శాలివాహనులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని జిల్లా అధ్యక్షుడు శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని రాజన్న ఆలయం వద్ద కవయిత్రి మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాలివాహన సంఘం కోసం పట్టణంలో స్థలం కేటాయించాలని కోరారు. ఇక్కడ జిల్లా అధ్యక్షుడు శంకర్, భీమరాజు కనకరాజు, సిరికొండ మల్లయ్య, శ్రీనివాస్, కొమురయ్య, అంజయ్య, పురుషోత్తం ఉన్నారు.

ముస్తాబాద్, మార్చి 13: మండల కేంద్రంలో కవయిత్రి కుమ్మరి మొల్లమాంబ జయంతిని శాలివాహన సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో శాలివాహన సంఘం అధ్యక్షుడు ఏదునూరి అంజయ్య, ఉపాధ్యక్షుడు ఎదునూరి దేవయ్య, కోశాధికారి దరిపల్లి శంకర్, సలహాదారులు ఏదునూరి రాములు, ఐలపురం లక్ష్మయ్య, శాలివాహన యువజన అధ్యక్షుడు ఏదునూరి భానుచందర్, ఉపాధ్యక్షుడు గోపీకృష్ణ పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో ఏడాది జైలు

చందుర్తి, మార్చి 13: హత్యాయత్నం కేసులో ఒకరికి ఏడాది జైలుశిక్షతోపాటు రూ.2వేల జరిమానా విధిస్తూ వేములవాడ సబ్ జడ్జి రవీందర్ తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళ్తే.. చందుర్తి మండల కేంద్రానికి చెందిన బుర్ర రాజారాంపై గ్రామానికి చెందిన అతడి సోదరుడు బుర్ర నాంపెల్లి 23 ఆగస్టు 2016లో కమ్మకత్తితో దాడికి పాల్పడగా, అప్పటి ఎస్ఐ కిరణ్‌కుమార్ హత్యాయత్నం కింద కేసు నమోదు చేశారు. బాధితుల తరపున అదనపు పీపీ గడ్డం లక్ష్మణ్ కేసు వాదించగా, పోలీసులు కోర్టులో సాక్ష్యులను ప్రవేశపెట్టడంతో నేరం రుజువైంది. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందిని ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించారు.

## ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఎల్లారెడ్డిపేట, మార్చి 13: వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంపీపీ పిల్లి రేణుక పదో తరగతి విద్యార్థులకు సూచించారు. బుధవారం అల్మాస్‌పూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు జరిగిన వీడ్కోలు కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇక్కడ ప్రధానోపాధ్యాయుడు కుమారస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

సిరిసిల్ల రూరల్, మార్చి 13: సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు, తంగళ్లపల్లి మండలం ఓబులాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం ఫేర్‌వెల్ డే వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. ఇక్కడ ఎంపీటీసీ రాజిరెడ్డి, హెచ్ఎంలు ఉపేందర్, రమాదేవి, ఎస్ఎంసీ చైర్మన్ జీవన్, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఇల్లంతకుంట, మార్చి 13: మోడల్ స్కూల్ ఫేర్‌వెల్ డే వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎస్ఐ రాజుగౌడ్ ఆకాంక్షించారు.

## నారాయణపూర్‌లో ముగిసిన సిద్ధోగం

నారాయణపూర్‌లో ఎమ్మెల్యే సత్యంను సన్మానిస్తున్న గ్రామస్తులు

ఎల్లారెడ్డిపేట, మార్చి 13: నారాయణపూర్‌లో మూడు రోజులుగా జరుగుతున్న రేణుకా జమదగ్ని కల్యాణోత్సవం, సిద్ధోగం కార్యక్రమాలు బుధవారంతో ముగిశాయి. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి రేణుకామాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

## ఆరోగ్య బీమా పత్రాలు పంపిణీ

కలెక్టరేట్, మార్చి13: పీఎం సూరజ్ పోర్టల్‌ను ప్రధాని న